



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 11 ఫిబ్రవరి 2026 పేజీలు : 04


# చంద్రబాబుకు జగన్ ఫోబియో పట్టుకుంది

- తిరుమల లడ్డుపై సిట్ నివేదిక ఇచ్చినా గ్లోబల్ ప్రచారం చేస్తున్నారు
- కూటమి నేతలు జగన్‌కు క్షమాపణ చెప్పాలి
- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం

**అనంతపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వైఎస్.జగన్ ఫోబియో పట్టుకుందని, నిద్రలో కూడా జగన్ గుర్తుకు వస్తున్నాడని అన్ని మతాల వారు తిరుపతి లడ్డును ప్రసాదంగా భావిస్తున్నారని ఆ తిరుపతి లడ్డుపైనే సిట్ నివేదిక ఇచ్చినా వైసిపి నేతలపై అసత్య ప్రచారాన్ని వీడనాడటం లేదని సీనియర్ నేత వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు నియమించిన సిట్ బృందాలు తిరుమల లడ్డు వ్యవహారంలో నివేదికలు ఇచ్చాయని, ఆ నివేదికల్లో ఎలాంటి జంతువుల కొవ్వు కలపలేదని నివేదికలు స్పష్టం చేసినా టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు, ఇతర టీడీపీ నేతలు అవాస్తవ ప్రచారాన్ని కొనసాగించడం ఎంత వరకు కరెక్టు అని ఈ విషయంలో మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి సీఎం చంద్రబాబు, ఇతర కూటమి నేతలు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా వైసిపి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ..టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఇప్పటి వరకు నాలుగు సార్లు సీఎం అయ్యారని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు రాజకీయంగా ఆయన అభద్రత భావంతో ఉన్నట్లు కనిపిస్తోందన్నారు. సీఎం చంద్రబాబుకు ఆయన పైనే నమ్మకం లేదని గత 20 నెలల్లో ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారని, ఏదో కొన్ని హామీలు మాత్రమే అమలు చేసినట్లు ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతిని కప్పి పుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. గతంలో దివంగత నేత ఎన్టీ రామారావు సీఎంగా ఉన్నప్పుడు ఆయనపై గ్లోబల్‌ప్రచారం చేశారని ఆ తర్వాత ఎన్టీఆర్ తనయుడు హరికృష్ణను కూడా వదిలి పెట్టకుండా వ్యక్తిగత ఆరోపణలు చేసి లబ్ధి పొందాడని ఆయన విమర్శించారు. రాజకీయాల్లో తనకు ఎవరు అడ్డు వచ్చినా వారిపై లేనిపోని ఆరోపణలు చేయడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని, అందులోభాగంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కూడా ఏదో ఒక మరక అంటించాలని అనుకుంటున్నాడని ఆయన ఆరోపించారు. పరిపాలనలో అన్ని రకాలుగా వైఫల్యం చెందిన చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, 20 నెలల కాలంలో 3 లక్షల కోట్ల అప్పులు చేశాడని ఆ డబ్బును ఎక్కడ ఖర్చు చేశారో కూడా చెప్పలేని స్థితిలో ఉన్నారని అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. చంద్రబాబు పాపం పండటం వల్లే శ్రీవారి లడ్డు విషయంలో ఆయన చేసిన ఆరోపణలపై వాస్తవాలన్నీ బయటకు వస్తున్నాయని ఇప్పటికైనా చంద్రబాబు, కూటమి నేతలు వైఎస్.జగన్‌కు క్షమాపణలు చెప్పి ఇచ్చిన హామీలపైన, పరిపాలన పైన దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలోనే అన్ని మతాల వారు వేంకటేశ్వర స్వామిని గౌరవిస్తారని తిరుమల లడ్డును పవిత్రంగా భావిస్తారని ఆయన చెప్పారు. అయితే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్, ఇతర టీడీపీ నేతలు తిరుమల లడ్డు ప్రసాదంలో జంతు కొవ్వు కలిసిందని ప్రచారం చేశారని అనంత వెంకటరామిరెడ్డి చెప్పారు. చంద్రబాబు చేసిన ఆరోపణలపై మా ఎంపి వైవి.సుబ్బారెడ్డి, బిజెపి నేత సుబ్రహ్మణ్యంలు, దేశంలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టును ఆశ్రయించారని, ఇందులో భాగంగా సుప్రీం కోర్టు ఆదేశాలతో సీబిఐ సిట్ ఏర్పాటు చేసిందని ఆ సిట్‌లో ఇద్దరు సిబిఐ అధికారులు ఉంటే మరో ఇద్దరు ఈ రాష్ట్ర ప్రభుత్వ అధికారులే ఉన్నారని ఆయన గుర్తు చేశారు. చివరకు లడ్డు ప్రసాదానికి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వుగాని, గొడ్డు మాంసం కొవ్వుగాని లేదని, ఎన్డీఆర్ఏ, ఏడిడిబి ల్యాబ్‌లు తేల్చినా ఇంకా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు దుష్ప్రచారం ఆపడం లేదని సిట్ నివేదికలో వాస్తవాలు బయటికి రావడం చంద్రబాబు గుర్తించడం లేదని చంద్రబాబు చేసిన ఆరోపణలు అవాస్తవాలు అని తేలడంతో మళ్లీ దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కోట్లాది మంది హిందువుల మనోభావాలను ఇప్పటికే చంద్రబాబు దెబ్బతీశారని, ఇప్పటికైనా చేసిన తప్పును ఒప్పుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో ఏ క్యాబినెట్ సమావేశం జరిగినా అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చిండానికి బదులు వైఎస్.జగన్ గురించే కలవరిస్తున్నారని వారికి జగన్ ఫోబియో పట్టుకుందని ఆయన ఆరోపించారు. సీఎంగా చంద్రబాబు గతంలో ఉన్నప్పుడు ఇప్పుడు ఆరోపణలు ఎదుర్కొంటున్న కంపెనీ నుంచే తిరుమల లడ్డు నెయ్యి కోసం కెజి 320, కెజి 321తో సరఫరా చేసింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. టిడిపి హయాంలో తక్కువ ధరకు సరఫరా తక్కువ ధరకే నెయ్యి కొనుగోలు చేయలేదా అని ఆయన నిలదీశారు. విలేకర్ల సమావేశంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, వైసిపి నాయకులు పెన్నోబిళేసు, వెన్నం శివారెడ్డి, జానీ, కేశవరెడ్డి, కుళ్లాయిస్వామి తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

## ఈ నెల 14 నుండి లేపాక్షిలో
# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం
- లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్





**లేపాక్షి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

లేపాక్షి శ్రీవీరభద్రస్వామి ఆలయంలో ఈనెల 14 నుండి మహాగణపతి సుదర్శన హోమంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని చైర్మన్ కరణం రామానందన్ తెలిపారు. సాయంత్రం 5 గంటల నుండి స్వామివారి గ్రామోత్సవం, రాత్రి 7.30 గంటలకు ధ్వజారోహణం, అంకురార్పణ పూజా కార్య క్రమాలు జరుగుతాయన్నారు. 15న మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా 8 గంటలకు అభిషేకాలు, అర్చనలు, 10 గంటలకు దీపోత్సవ కార్యక్రమం, రుద్రహోమం నిర్వహిస్తామన్నారు. 11 గంటలకు వృషభ వాహనోత్సవం, 12 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం, సాయంత్రం 5 గంటలకు నాలుగు యామ పూజలు ప్రారంభమవుతాయన్నారు. రాత్రి 7 గంటల నుండి తెల్లవారుజామున 5 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. 16వ తేదీన ఉదయం 10 గంటలకు రథ సంప్రోక్షణ, 11గంటలకు దవనోత్సవం, మధ్యాహ్నం ఒంటి గంటకు శివపార్వతుల బ్రహ్మరథోత్సవం ఉంటుందన్నారు. 17న తేదీన ఉదయం 10 గంటలకు సింహ వాహనం ఉత్సవం, 11 గంటలకు చండీ హోమం, 1.30 గంట లకు మహా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 5 గంటలకు పార్వేట ఉత్సవం, రాత్రి 10 గంటలకు ముత్యాల పల్లకి సేవ ఉంటుందన్నారు. 18వ తేదీన ఉదయం 8 గంటలకు వసంతోత్సవం అనంతరం ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాత్రి 8.30 గంటలకు శయనోత్సవం కార్యక్రమంతో శివరాత్రి ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్, ఈఓ నరసింహమూర్తిలు తెలిపారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



పూజలు చేస్తున్న జిల్లా కలెక్టర్ ఆనంద్. చిత్రంలో ట్రస్టు ముఖ్యులు అశ్వర్థ నాయక్ తదితరులు



సమావేశానికి హాజరైన అధికారులు, శ్రీ సేవా లాల్ మహారాజ్ ట్రస్ట్ సభ్యులు, ఇతరులు

**గుత్తి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల కోసం పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం గుత్తి మండలం సేవా గఢ్ లోని సేవాలాల్ మహరాజ్ ఆలయం పక్కనున్న సమావేశ హాల్‌లో ఈనెల 13, 14, 15వ తేదీలలో నిర్వహించే శ్రీ సేవా లాల్ మహరాజ్ జయంతి వేడుకలకు సంబ ంధించిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ.. సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు పక్కాగా ఉండాలని, ఎంట్రీ, ఎగ్జిట్ జాగ్రత్తగా చూసుకో వాలని, ఆర్డీఓ, డిఎస్పీ సమన్వ యం చేసుకుని ఏర్పాట్లు చేపట్టాల న్నారు. శానిటేషన్ కోసం అవసరమైన సిబ్బందిని నియమించాలని, ఇబ్బంది లేకుం డా శానిటేషన్ చేపట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ట్రస్ట్ వారితో సమ న్వయం చేసుకుని తాగునీరు అందించాలన్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసుకుని మానిటర్ చేయాల న్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని, జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం శ్రీ జగ దాంబ మాత దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ అశ్విన్ మనిదీప్, గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీ ఎస్బి శ్రీని వాస్, శ్రీ సేవాలాల్ మహరాజ్ ట్రస్ట్ అధ్యక్షుడు కేశవనాయక్, ట్రస్ట్ నుంచి అశ్వత్థనాయక్, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, డీఎల్డిఓ విజయలక్ష్మి, సేవాగఢ్ సర్పంచ్ వెంకటేష్, గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, ఎక్సైజ్ ఎస్ఐ పి.గోపాల్, సిబ్బంది, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మారుమ్రోగిన పరిటాల నివాసం

- వెంకటాపురంలోని నివాసంలో శివమాలదారులతో పూజా కార్యక్రమం - పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత, కుటుంబ సభ్యులు
- మారెమ్మ అమ్మవారి విగ్రహ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే సునీత



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత తదితరులు



కొత్తగేరి (ఎగువపల్లి)లో పర్యటిస్తున్న పరిటాల సునీత

**రామగిరి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

రామగిరి మండలం వెంకటాపురంలోని పరిటాల నివాసం శివ నామస్మరణతో మారుమ్రోగింది. సోమవారం రాత్రి ఎమ్మెల్యే పరి టాల సునీత నివాసంలో శివ మాలదారులతో ప్రత్యేక పూజ కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీ తతో పాటు పరిటాల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొ న్నారు. శివ మాలదారులు ఆ పరమశివున్ని కీర్తిస్తూ భజనలు చేశారు. అన ంతరం వారికి అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. పవి త్రమైన మాఘమాసంలో తమ ఇంట శివ పూజ జరగడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఆ పరమ శివుని ఆశీస్సులు రాప్తాడు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, పాడిపం టలతో సస్యశ్యామలం కావాలని ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం ఆమె నసనకోట పంచాయ తీ కొత్తగేరి (ఎగువపల్లి)లో పర్యటించారు.గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో బుధవారం నుంచి జరగనున్న శ్రీ మారెమ్మదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విగ్రహ ప్రతి ష్టాపన కార్యక్ర మానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉందని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# విద్యార్థులు తమ లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలి

- పదవ తరగతి ప్రీ-ఫైనల్ పరీక్షలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ - బుక్కపట్నం డిగ్రీ కాలేజ్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్ష కేంద్రం తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ , డీఈవో, బుక్కపట్నం డిగ్రీ కాలేజ్ లో విద్యార్థులతో ముచ్చటిస్తున్న జిల్లా కలెక్టర్

**కొత్తచెరువు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

విద్యార్థిని విద్యార్థులు లక్ష్యం ఏర్పరచుకొని ఉన్న తమైన విద్యను అభ్యసించి సమాజానికి అవసరమైన సేవలు అందించేలా ఉండాలని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ సూచించారుశ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలంలోని జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి ప్రీ-ఫైనల్ పరీక్షలను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ తనిఖీ చేశా రు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును పరి శీలిం చిన కలెక్టర్ అనంతరం పాఠశాల ఆవరణలోని టాయి లెట్లను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన బోధన అందించి, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కలెక్టర్ వెంట డి ఈ ఓ జీ కృష్ణప్ప ఎంఈఓ లు పాల్గొన్నారు బుక్కపట్నం డిగ్రీ కాలేజ్ .. ను..ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ... శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆయన కళాశాల సిబ్బంది గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు అలాగే కళాశాల విద్యార్థిని విద్యార్థులతో మమేకమై వాళ్లకు అనేక ప్రశ్నలు సంబోధించారు అందులో భాగంగా భవిష్యత్తులో మీరు ఏమవుతారు అని ప్రశ్నించారు పిల్లలు కొంత మంది పోలీస్, టీచర్లు, సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, వ్యాపారవేత్తలు రైతులు అవుతామని తెలియజేశారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విత్తనం ఏ విధంగా అయితే భూమి నుంచి చీల్చుకొని వచ్చే సమాజానికి ఉపయోగ పడుతుందో అలాగే విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని సమాజానికి ఉపయోగపడాలని సూచించారు విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని కూడా తెలియజేశారు విద్యార్థులు సంకల్పబలంతో చదివితే సాధించలేనిది ఏమీ లేదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాసులు ,డాక్టర్ వి రాజ్ మహమ్మద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి ఓబ్లేష్ భారతి సామకోటి శంకర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఈ నెల 15న వక్ఫ్ భూముల పరిరక్షణ, ఆదాయ వనరుల పెంపుపై సర్వసభ్య సమావేశం

- విజయవంతం చేయాలని కోరిన ఏపీ రాష్ట్ర ముతవల్లీల, మేనేజింగ్ కమిటీల సంక్షేమ సంఘం అధ్యక్షులు అల్హాజ్ కె.ఎం.షకీల్ షఫీ

**అనంతపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త బ్యూరో**


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముతవల్లీల, మేనేజింగ్ కమిటీల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ ఉదయం 11 గంటలకు అనంతపురం పట్టణ ంలోనీ డ్రైవర్స్ కాలనీ ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని ఏపీ రాష్ట్ర ముతవల్లీల, మేనేజింగ్ కమిటీల సంక్షేమ సంఘం అధ్యక్షులు అల్హాజ్ కె.ఎం.షకీల్ షఫీ పేర్కొన్నా రు. మంగళవారం ఆయన ఏర్పాటు చేయనున్న కార్యక్రమంపై మాట్లాడు తూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం చేపట్టిన ల్యాండ్ పుల్లింగ్ విధానం ద్వారా వక్ఫ్ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడటం మరియు ఆ భూముల ద్వారా ఆదాయాన్ని పెంపొందించే మార్గాలపై చర్చించడమే ఈ సమావేశం ప్రధాన అజెండా కాగా, వక్ఫ్ భూములను అభివృద్ధి చేయడం ద్వారా అటు రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు, ఇటు దర్గాలు, మసీదులు మరియు ఇతర వక్ఫ్ సంస్థ లకు శాశ్వత ఆదాయ వనరులను కల్పించడం, ల్యాండ్ పుల్లింగ్ విధానంలోని లోటుపాట్లను సరిదిద్దుతూ, ప్రజలకు మరియు సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా ఒక ఖిబృహత్తర పథకం అమలుపై ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించడం, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీలు, మత పెద్దలు సహకరించాలని కోరారు. “వక్ఫ్ భూములు జాతి సంపద. వాటిని కాపాడుకుంటూనే, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ల డం ద్వారా ముస్లిం సమాజానికి మేలు జరుగుతుంది. ఈ లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అన్నారు. రాష్ట్రంలోని ముతవల్లీలు, సజ్జాదానషీన్‌లు, మేనేజింగ్ కమిటీ సభ్యులు, మాజీ ముతవల్లీలు, ఇమా ములు మరియు ప్రజా సంఘాలు, న్యాయవాదులు అందరూ ఈ సమా వేశానికి హాజరై తమ అమూల్యమైన సలహాలు అందించాలని కోరుతు న్నామన్నారు.

# మార్చి 10 నాటికి 50 టీఎంసీలు తీసుకురావాలన్నదే లక్ష్యం

- హంద్రీనీవా ద్వారా ఇప్పటికి 44 టీఎంసీల నీళ్లు తీసుకొచ్చాం- రికార్డు స్థాయిలో లైనింగ్ పనులు పూర్తి చేశాం
- ఉమ్మడి అనంతపురం జిల్లాలో 190 చెరువులకు నీళ్లు ఇచ్చాం - పెండింగ్ పనులు నీటి సరఫరా బంద్ అయిన తర్వాత చేపడుతాం
- ప్రభాతవార్త ఇంటర్వ్యూలో హంద్రీనీవా ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్ వెల్లడి

**అనంతపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త బ్యూరో**

హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా వచ్చే మార్చి 10వ తేది నాటికి 50 టీఎంసీలు నీటిని తీసుకురావాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకు 44 టీఎంసీల నీరు వచ్చినట్లు హంద్రీనీవా(హెచ్ఎన్ఎస్ఎస్) హంద్రీనీవా జిల్లా ఎస్ఈ ఎ.రాజాస్వరూప్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. హంద్రీనీవా నీటితో రాయలసీమ మరో కోస్తా కానుందని హంద్రీనీవా కాలువలకు లైనింగ్ పనులు చేయడం ద్వారా నీటిని ఎక్కువగా తీసుకొచ్చేందుకు అవకాశం ఏర్పడిందని ఈ ఏడాది కుప్పం వరకు నీళ్ల తీసుకెళ్లామని కుప్పం నియోజకవర్గం ఉన్న అన్నమయ్య జిల్లాకు 4.4 టీఎంసీల నీరు తీసుకెళ్లామని ఉమ్మడి అనంతపురం జిల్లాలో హంద్రీనీవా ద్వారా 190 చెరువులకు నీళ్ల ఇచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర ఆశయంతో ఎక్కువ నిధులు వెచ్చించడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని ఆయన వెల్లడించారు. మంగళవారం ప్రభాతవార్తకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో హంద్రీనీవా కింద చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. హంద్రీనీవా పథకంలో భాగంగా కాలువలు లైనింగ్ పనులు చేస్తే నీటి సామర్థ్యం పెరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా 3,850 క్యూ సెక్కుల సామర్థ్యంతో నీరు వచ్చే 0 కిలోమీటర్లు 216 కిలోమీటర్ల వరకు అంటే మాల్యాల నుంచి జీడిపల్లి వరకు లైనింగ్ పనులు చేపట్టామన్నారు. 216 కిలోమీటర్ నుంచి 400 కిలోమీటర్ల వరకు 2,500 క్యూ సెక్కులతో లైనింగ్ పనులను కాలువ వెడల్పు పనులకు ప్రధాన కాలువ చేపట్టినట్లు ఆయన తెలిపారు. కాలువ లైనింగ్ పనులు, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి ప్రస్తుతం కాలువలో నీరు ఉన్నందున చేపట్ట లేదని కాలువలో నీరు ఆగిన తర్వాత టెండర్ షెడ్యూల్‌లో ఏప అభివృద్ధి పనులు పేర్కొన్నారో వాటన్నింటినీ 100కి 100 శాతం పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల లైనింగ్ పనులను 100 రోజుల్లోనే పూర్తి చేసి జులై 17 నుంచి 3,850 క్యూ సెక్కులతో నీటిని తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు. జులై 17 నుంచి 3,850 క్యూ సెక్కులతో హంద్రీనీవాలో నీటిని తీసుకొస్తే జిల్లాకు ఇప్పటికే 60 టీఎంసీలకుపైగానే వచ్చి ఉండేవని, ఆ నీరు ఎక్కడికి వెళ్లిందని కొందరిలో అనుమానాలు ఉన్నాయని ప్రశ్నించగా లైనింగ్ పనులు పూర్తి అయినప్పటి నుంచి కంటిన్యూగా 3,850 క్యూ సెక్కులతోనే నీరు వచ్చి ఉండదు కదా అని ఆయన సమాధానం ఇచ్చారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, కాలవ నీటి ప్రవాహం ఎక్కువైనప్పుడు పంపుల వద్ద ఇబ్బందులు, కొన్ని సందర్భాల్లో కాలువలు తెగిపోతాయేమో అన్న ఆందోళనలు కలిగాయని ఆయన గుర్తు చేశారు. ఆరు సార్లు ప్రధాన కాలువ రీచ్ అయ్యే ప్రమాదాన్ని ఆదిలోనే అరికట్టి నీరు వృథా కాకుండా పెద్ద సమస్యలు ఉత్పన్నం కాకుండా హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు. 3,850 క్యూ సెక్కులతో కాలవ లైనింగ్ పనులు చేశామనే కారణంతో, అదే సామర్థ్యంతో కంటిన్యూగా నీరు వదిలేందుకు ఎదురయ్యే ఇబ్బందులు కూడా తెలుసుకోవాలని ఆచరణలో అన్ని సమస్యలను దాటుకుంటూ నీటి సామర్థ్యాన్ని పెంచుకుంటూ వచ్చామన్నారు. ప్రధాన కాలువ లైనింగ్ పనులను తక్కువ కాలంలో చేయడం వల్ల నాసిరకం పనులు చేశారనే ఆరోపణలు ఉన్నాయని ప్రశ్నించగా అది వాస్తవం కాదని క్వాలిటీతోనే హంద్రీనీవా ప్రధాన కాలువ పనులు చేసినట్లు ఆయన వెల్లడించారు. హంద్రీనీవా ప్రధాన కాలువ లైనింగ్, వెడల్పు పనులు చేసేందుకు టెండర్లు చేజిక్కించుకున్న కంపెనీలు, ఏజెన్సీలు అన్ని పెద్ద పెద్ద కంపెనీలు కావడం వల్లే అదునాథన యంత్రాలతో హంద్రీనీవా లైనింగ్, వెడల్పు పనులను శరవేగంగా పూర్తి చేసినట్లు క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడలేదని జెఈ నుంచి సిఈ వరకు ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పనులు చేసినట్లు ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్ వెల్లడించారు. రాష్ట్రంలో 2025 సంవత్సరంలో హంద్రీనీవా లైనింగ్, వెడల్పు పనులను పూర్తి చేయడం ఒక రికార్డు అని ఇంకా అక్కడక్కడ మిగిలిపోయిన పెండింగ్ పనులను కాలువలో నీరు ఆగిన తర్వాత చేపడుతామన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేదని హంద్రీనీవాను టాప్ ప్రయారిటీగా రాష్ట్ర ప్రభుత్వం బావిస్తోందని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. హంద్రీనీవా పథకం కింద వివిధ అభివృద్ధి పనులు చేసేందుకు సిబ్బంది, ఇంజినీర్‌ల కొరత కూడా లేదని ఆయన చెప్పారు. ఈ ఏడాది హంద్రీనీవా పథకం కింద ఇప్పటి వరకు కర్నూలు జిల్లాకు 1.48 టీఎంసీలు, అనంతపురం జిల్లాలో అనంతపురం నుంచి జీడిపల్లి వరకు 3.8 టీఎంసీలు, మొత్తం అనంతపురం జిల్లాలో 27.5 టీఎంసీలు, శ్రీ సత్యసాయి జిల్లాకు 24 టీఎంసీలు, కుప్పం నియోజకవర్గం ఉన్న అన్నమయ్య జిల్లాకు 4.4 టీఎంసీల నీటిని తీసుకొచ్చినట్లు హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ ఎ.రాజాస్వరూప్‌కుమార్ వెల్లడించారు. 2025 సంవత్సరం ఆగస్టు 30వ తేదిన హంద్రీనీవా జలాలకు సంబంధించి కుప్పంలో సీఎం చంద్రబాబునాయుడు జలహారతి ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. హంద్రీనీవా పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువ మంచి ఫలితాలు వస్తాయని, రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హంద్రీనీవా కింద ఆయకట్టుకు రాబోయే రోజుల్లో నీరు ఇచ్చే విషయంలో రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో చర్యలు గైకొంటారని ఓ ప్రశ్నకు సమాధానంగా ఆయన తెలిపారు.



హంద్రీనీవా ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్

# ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరణ చేయాలి

## రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్

కళ్యాణదుర్గం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



రౌండ్ టేబుల్ సమావేశంలో ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ సమస్యపై చర్చిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

అనంతపురం జిల్లా పేద ప్రజల జీవితాల్లో యాభై సంవత్సరాలుగా వెలుగులు నింపుతున్న ఆర్డీటీ (రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్) సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలోని ఎన్జీవో సమావేశ భవనంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎల్‌ఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందల రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ – రాష్ట్రంలో ఏ ట్రస్టు చేయలేని స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను ఆర్డీటీ సంస్థ చేపట్టి, దళితులు, గిరిజనులు, బీసీలు సహా అన్ని అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చింద న్నారు. కరువు పీడిత అనంతపురం జిల్లాలో ప్రజలను కాపాడిన గొప్ప సేవా సంస్థ ఆర్డీటీ అని కొనియాడారు. అలాంటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరణ చేయకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి దేశ రాజధాని ఢిల్లీ వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు హెచ్. అక్కులప్ప, టైలర్ వన్నూరుస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ సర్పంచ్ తేనగల్లు లింగన్న, మాజీ జడ్పీటీసీ కుందుర్పి రాజగోపాల్, మాజీ సర్పంచ్ బాబు రావు, టీడీపీ నాయకులు ఓబుగానిపల్లి సుబ్బరాయప్ప, రాళ్ల అనంతపురం ముత్యాల్, జేఏసీ కన్వీనర్ సాకే హరి, కుంటిమిద్దే ఓబులేసు, ఐపార్సపల్లి గోవిందు, ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకులు తిమ్మరాజు, చెలిమెప్ప, గౌరయ్య, పులికల్లు తిప్పయ్య, కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి, కరీం, ఎల్‌ఆర్‌పీఎస్ నాయకులు సాకే మారెన్న, మహాలింగ, చెన్నమల్ల, రవి, రామాంజినేయులు, రాజు, మహిళా నాయకులు అలివేలమ్మ, రత్నమ్మ, రామలక్ష్మి, యశోదమ్మ, కృపమ్మ, కొండాపురం సీటీటీ మల్లికార్జున, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గంలో దొంగల బీభత్సం

## బంగారు దుకాణంలో దాదాపు 2.5 కేజీల వెండి చోరీ

రాయదుర్గం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



చోరీకి గురైన సయ్యద్ జ్యువలరీ బంగారు దుకాణం

పట్టణంలో మంగళవారం ఉదయం తెల్లవారు జామున మూడున్నర గంటల సమయంలో బళ్లారి రోడ్డులో ఉన్న సయ్యద్ జ్యువలరీ బంగారు దుకాణంలో దొంగలు బీభత్సం సృష్టించారు మామూలుగా రద్దీ ఉన్న ప్రధాన రహదారి తెల్లవారుజామున కావడంతో పాల వ్యాపారులు కూరగాయల వ్యాపారాలు సంచారం ఉన్న సమయంలోనే దొంగలు దుకాణం షెటర్ను పగలగొట్టి లోనికి వెళ్లి దొంగతనానికి పాల్పడిన సంఘటన పట్టణంలో చర్చనీయాంశం మారింది నియోజకవర్గ వ్యాప్తంగా దొంగతనాలు తరచుగా జరుగుతూ ఉండడంతో పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పోయిందని ప్రజలు మాట్లాడుకుంటున్నారు గత ఏడాది కాలంలోనే అనేక దుకాణాల్లో షట్టర్లను పగులు కొట్టి చిన్న చిన్న దొంగతనాలు జరుగుతుండేటివి . అయితే ఈ మధ్య ఈ నెలలోనే మండల నియోజకవర్గంలోని డి హిరేహాల్ మండల కేంద్రంలో, మంగళవారం తెల్లవారుజామున రాయదుర్గం పట్టణంలో జరిగిన పెద్ద దొంగతనాలని తెలుస్తోంది దొంగలు ఐదు మంది పాల్గొన్నట్లు సీసీ కెమెరాలు నమోదయింది దొంగతనం జరిగిన దుకాణంలో జిల్లా కేంద్రం నుండి క్లూస్ టీం పోలీసులు వచ్చి పరిశీలించి ఆధారాలు సేకరించి వెళ్లారు ఈ విషయంపై పోలీసుల నుండి మరింత సమాచారం అందాల్సి ఉంది

# ఘనంగా టిడిపి నేత ధర్మ తేజ జన్మదిన వేడుకలు

## మల్లేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన టీడీపి నాయకులు



కేక్ కట్ చేస్తున్న టిడిపీ నాయకులు

కంబదూరు , ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మేనల్లుడు టీడీపీ నేత దేవినేని ధర్మ తేజ జన్మదిన వేడుకలను కంబదూరు మండల వ్యాప్తంగా టిడిపి శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కంబదూరు మండల కేంద్రంలోని మల్లేశ్వర స్వామి ఆలయంలో ధర్మ తేజ పేరు మీద టీడీపి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టిడిపీ నాయకులు కేక్ కట్ చేసి ధర్మతేజకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సురేంద్ర బాబు అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తూకాల్లో నొక్కేస్తూ దర్జాగా రేషన్ డీలర్లు..

శెట్టూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



తహసీల్దార్‌కు పిర్యాదు చేస్తున్న లబ్దిదారుడు

ప్రతినెలా రేషన్ బియ్యం తూకాల్లో కోత పడుతోంది.గత మూడు నెలలుగా ఇదే తీరు కొనసాగడంతో మండల పరిధి లోని మాకొడికి గ్రామం వాసులు మంగళవారం తహసీల్దార్ ఈశ్వరమ్మకు పిర్యాదుచేశారు.అయితే మండలంలో ప్రతీ గ్రామంలో ఇదే తంతు జరుగుతున్నట్లు ఆయా గ్రామ రేషన్ కార్డు దారులు చర్చించు కొంటున్నారు.ప్రతీ రేషన్ షాప్‌లో తూకాలకు ముందుగానే సుమారు రెండుకిలోల బరువుగల గోనెసంచి తూనీకపైఉంచి డీలర్లు రేషన్ లబ్దిదారుల పొట్టలు కొడుతున్నారని మండల పరిదిలోఉన్నరేషన్ లబ్దిదారులు ఆరోపించారు. ప్రస్తుతం మాకొడికి గ్రామంలో ఓ చౌకదాన్యపు దుకాణంలో తూకాలలో జరుగుతున్న మోసంపై ఆగ్రామనికి చెందిన రేషన్ కార్డు దారుడు సత్యనారాయణ తహసీల్దార్ కు పిర్యాదు చేసారు వెంటనేడీలర్ పై చర్యలు తీసుకుంటామనిలబ్దిదారులకు తెలిపారు.

# తహశీల్దార్ మధునాయక్‌ను సన్మానించిన బిజెపి నాయకులు

గోరంట్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



తహశీల్దార్‌ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

గోరంట్ల మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మధునాయక్‌ను గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ నాయకులు మంగళవారం శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ మేదర శ్రీనివాసులు, వెంకటాచలం, భజంత్రీ శంకర, కాచర్ల హరీష్, వడల చంద్రారెడ్డి, శంకర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, కాటేపల్లి నరేష్, గుమ్మయ్యగారిపల్లి సాయినాథ్‌రెడ్డి, కళ్యాణ్, లక్ష్మీనరసు, షబ్బీర్, జయరాంనాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు దాహం తీర్చ లేదంటూ విద్యార్థులు నిరసన

## సర్పంచ్ ఇంటి ముందు భోజనం ప్లేట్లతో విద్యార్థులు నిరసన

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



సర్పంచ్ ఇంటి ముందు విద్యార్థుల ఆందోళన చేస్తున్న దృశ్యం

త్రాగు నీటి కోసం సర్పంచ్ ఇంటిముందు విద్యార్థులు నిరసన బ్రహ్మసముద్రం మండల పరిధిలోని నాగిరెడ్డి పల్లి లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు త్రాగు నీరు అందించాలని నాగిరెడ్డిపల్లి సర్పంచ్ ఇంటి ముందు నిరసన తెలిపారు. మధ్యాహ్న భోజనం తిన్న తర్వాత విద్యార్థులు ప్లేట్లు కడుక్కోడానికి, త్రాగడానికి నీళ్ల లేకపోవడంతో విద్యార్థులు రోడ్డెక్కారు. గ్రామంలో సర్పంచ్ , స్కూల్ కమిటీ చైర్మన్ ఇళ్ళ ముందు కాళీ ప్లాట్లతో నిరసన తెలిపారు. వారం రోజుల నుంచి తాగునీటి ఇబ్బందులు పడుతున్న గ్రామ సర్పంచ్ దృష్టికి, స్కూల్ కమిటీ చైర్మన్ దృష్టి కి తీసుకువెళ్లిన పరిష్కరించలేదని విద్యార్థులను హెడ్మాస్టర్ పో లమ్మ విద్యార్థులను సర్పంచ్ను అడగాలని పంపినట్టు సమాచారం. విద్యార్థుల బాగోగులు చూడాల్సిన హెడ్మాస్టర్ విద్యార్థులు రోడ్డెక్కి ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న సర్పంచ్ ఇంటికి వెళుతున్న వెంట ఒక ఉపాధ్యాయుడు కూడా వెళ్లకుండా విద్యార్థుల బాధ్యత హెడ్మాస్టర్ కు లేదా తాగునీటి సమస్య తీర్చాల్సిన పంచాయతీ అధికారులు నిద్ర వ్యవస్థలో ఉన్నారంటూ ప్రజలు వాపోతున్నారు. దీనికి తోడు పాఠశాల ఉన్నతాధికారులు పర్యవేక్షణ లోపించిందంటూ ప్రజలు ఆపోతున్నారు పాలకులు నిర్లక్ష్యం వహిస్తే వేలకు వేలు జీతాలు తీసుకుంటూ చుట్టపోచూపుగా అధికారులు పంచాయతీని సందర్శిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు ప్రతిరోజు ఇంటి నుంచి బాటిల్ ద్వారా తెచ్చుకున్న నీరు మధ్యాహ్నం లోపలే ఖాళీ అవుతుందన్నారు. మధ్యాహ్నం భోజనం తర్వాత ప్లేట్లు కడుక్కోవడానికి తాగడానికి నీళ్ల లేకపోవడంతో తాము రోడ్లపై కి రావాల్సి వచ్చింది అని విద్యార్థులు తెలిపారు.

# పక్షులను రక్షిద్దాం ప్రకృతి సమతుల్యతను కాపాడుదాం



విద్యార్థులకు పక్షుల గూళ్లను పంపిణీ చేసిన నిర్వాహకులు

డి.హిరెహాళ్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

వేసవికాలం ముగిసి వర్షాకాలం ప్రారంభమయ్యే వరకు తమ పరిసర ప్రాంతాల్లో పక్షులకు గూళ్ళు ఏర్పాటు చేసి నీటి సౌకర్యం కల్పించాలని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఆర్. శ్రీనివాసులు అవగాహన కల్పించారు. మంగళవారం డి. హిరేహాళ్ మండలం సోమలాపురం మండల పరిషత్ ప్రాథమిక మోడల్ పాఠశాల ఆవరణలో రాయదుర్గం మాస్ ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్ అవుట్ రీచ్ వర్కర్లు, పియర్ ఎడ్యుకేటర్ ప్రియాంక ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని పక్షుల సంరక్షణపై అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతు వేసవి కాలంలో పక్షులు ఎదుర్కొనే సమస్యలు, వాటిని సంరక్షించేందుకు ప్రతి ఒక్కరు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. పక్షులను రక్షించడం ద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడవచ్చని ప్రతి విద్యార్థి విధిగా తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో పక్షులకు నీరు, గూళ్ళు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి సుజ్లాన్ సంస్థ ప్రోగ్రామ్ పార్టనర్‌గా, మాస్ ఎడ్యుకేషన్ సంస్థ భాగస్వామిగ వ్యవహరించి నిర్వహించిన కార్యక్రమంలో పక్షుల సంరక్షణలో భాగంగా విద్యార్థులకు గూళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు పార్వతి, రూపాదేవి, విజయశాంతి, అనిల్ కుమార్, మాస్ సంస్థ అవుట్‌రీచ్ వర్కర్లు జె. లక్ష్మి, పరమేశ్వర కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చిరుత సంచారంతో ప్రజల్ని అప్రమత్తం చేస్తున్న ఫారెస్ట్ అధికారులు..

మడకశిర టౌన్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఫారెస్ట్ అధికారులు.

మండల పరిధిలోని ఎల్లోటి గ్రామంలో గత మూడు రోజులుగా చిరుత సంచారంతో గ్రామస్తులు భయాందోళనకు గురి కావడంతో అటవీ శాఖ అధికారులు అక్కడే మకాం వేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. శనివారం ఆ గ్రామంలో చిరుత సంచరించి జింకను వేటాడి చంపిన దృశ్యం విధితమే ఈ నేపథ్యంలో గత మూడు రోజులుగా అటవీశాఖ అధికారులు చిరుత కదలికపై నిఘా వేసి అది ఏ ప్రాంతం వైపువెళ్ళింది అన్నదానిపై నిఘా వేశారు తాజాగా మంగళవారం రాత్రి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ చప్ల నాయక్,బీట్ ఆఫీసర్ దివాకర్, సంజీవ రాయుడు,భీమప్ప తదితర అధికార బృందం గ్రామంలో ప్రజల్లో భయాందోళనకు గురికాకుండా ఉండాలని అప్రమత్తంగా ఉండాలని అంతేకాకుండా చిరుత అడుగులను కూడా పసిగట్టి పరిస్థితిని సమీక్షిస్తామని అంతవరకు రాత్రి వేళల్లో కూడా ఫారెస్ట్ అధికారులు గ్రామంలోనే పహార కాస్తారని కూడా అధికారులు పేర్కొన్నారు.

# అగ్ని ప్రమాదంలో ఆరు పొట్టేళ్లు నష్టం

## ప్రభుత్వమే ఆదుకోవాలి వడ్డే హనుమప్ప

గుమ్మఘట్ట ఫిబ్రవరి 10 ప్రభాత వార్త



అగ్ని ప్రమాదంలో మరణించిన పొట్టేళ్లు

మండల పరిధిలోని శిరిగేదొడ్డి గ్రామానికి చెందిన వడ్డే హనుమప్ప కు చెందిన ఆరు పొట్టేళ్లు అగ్ని ప్రమాదంలో నష్ట పోయాయి మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాలకు హనుమప్ప చిన్న పొట్టేలు షెడ్డు కట్టుకొని అందులో ఆరు పొట్టేళ్లు మేపుతుండగా ఉన్నది ఉన్నట్టుగానే అక్కడే ఉన్న చిన్న కొలిమి నిప్పులు చెలరేగి పొట్టేళ్ల షెడ్ కు అగ్ని రాదుకొని షెడ్ మరియు అందులో ఉన్నటువంటి పొట్టేళ్లు కాలిపోయాయి సుమారు లక్షా ఇరవై వేల రూపాయలు నష్టం వాటిల్లిందని లబోదిబోమంటున్నారు కన్నీటి పర్యాంతం అయ్యారు విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిన్న రాయుడు తెలిపారు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని హనుమన్న కోరారు.

# ఉపాధి హామీ పనులపై పిడి సమీక్ష

- పనుల్లో అవకతవకలు జరిగితే శాఖాపరమైన చర్యలు
- ఈనెల 20 లోపు పనులు పూర్తి చేయాలి
- పిడి విజయేంద్రప్రసాద్

లేపాక్షి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న పిడి విజయప్రసాద్

లేపాక్షి ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై ఉపాధి హామీ పిడి విజయేంద్రప్రసాద్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఉపాధి హామీ పనులకు సంబంధించిన బిల్లులను సమీక్షించారు. అదేవిధంగా కూలీల హాజరు పట్టికను పరిశీలించారు. పంచాయతీల వారీగా ఉపాధి హామీ పనులను సంబంధిత టెక్నికల్ అసిస్టెంట్ల, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ గతంలో మంజూరైన ఉపాధి హామీ పనులను ఈనెల 20 లోపు పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే రెండు, మూడుసార్లు తేదీలను పెంచడం జరిగిందన్నారు. ఇకపై అలాంటిది ఉండదన్నారు. ఉపాధి హామీ పనులలో అవకతవకలు జరిగినట్లు తన దృష్టికి వస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కూలీల సంఖ్యను గణనీయంగా పెంచాలని ఉపాధి హామీ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శివానందనాయక్, ఎంపీడీఓ నరసింహులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# శివరాత్రి బ్రహ్మోత్సవాల కరపత్రాలు విడుదల

లేపాక్షి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

లేపాక్షి శ్రీవీరభద్ర స్వామి ఆలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో మంగళవారం శివరాత్రి బ్రహ్మోత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రామానందన్‌తో పాటు దేవాదాయశాఖ జిల్లా అధికారి నరసింహరాజు మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాలు ఈనెల 14న ప్రారంభమవుతాయన్నారు. గతంలో కంటే ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. స్థానికులు, ప్రజాప్రతినిధులు ఉత్సవాల నిర్వహణలో చేదోడువాదోడుగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఓ నరసింహమూర్తి, ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాస్‌కుమార్, దేవాదాయశాఖ సహాయకులు మల్లికార్జున, పురావస్తుశాఖ సహాయకులు రాము, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల తీరును పరిశీలించిన ఎంఈఓ శ్రీధర్

రొళ్ల ఫిబ్రవరి10 ప్రభాత వార్త:



విద్యార్థుల పరీక్ష తీరును పరిశీలిస్తున్న ఎంఈఓ

మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి హిందీ ప్రీ ఫైనల్ పరీక్షలను మంగళవారం ఎంఈఓ శ్రీధర్ పరిశీలించారు. ఈ పరీక్షలకు నలుగురు విద్యార్థులు గైర్హాజరు అయినవారి వివరాలపై ఉపాధ్యాయులను ఆరా తీశారు.విద్యార్థులు లాంగ్ ఆబ్సెంట్ అయిన వారి వివరాలను తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా తెలియజేసి తప్పకుండా పాఠశాలలకు హాజరు అయ్యేటట్లు చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదో తరగతి కేజీబీవీ,గురుకుల పాఠశాల విద్యార్థులు పాఠశాలలోనే ఉండి చదువుకునే విద్యార్థులకు తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అలాగే మండలంలోని ఎంకేపల్లి వద్రహట్టి ప్రాథమిక పాఠశాల లో జరుగుతున్న ఎఫ్ఏ 4 ఇంగ్లీష్ పరీక్ష ను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ..పరీక్షలు ముగియగానే వెంటనే అసెస్మెంట్ పుస్తకాలను దిద్ది వచ్చిన మార్కులను ఆన్లైన్లో నమోదు చేయడానికి సిద్ధం చెయ్యాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ ఐ



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి

డి.హిరెహాళ్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

గ్రామప్రజలు, ముఖ్యంగ యువత సైబర్ నేరాలపట్ల అప్రవత్తంగా ఉంటు జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్.ఐ. గురుప్రసాద్‌రెడ్డి అవగాహన కల్పించారు. మంగళవారం రాత్రి డి.హిరెహాళ్ మండలం ఓబులాపురం గ్రామంలో ఎస్సై తన సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటుచేసి నేరాలు, ప్రమాదాలు, చోరీలు తదితర అంశాలపై వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వాహన చోదకులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, మోటార్ సైకిల్ వాహనదారులు విధిగ హెల్మెట్ ధరించాలని ఎస్సై తెలిపారు. సైబర్ నేరాలపట్ల జాగ్రత్తగా ఉంటు నేరాలకు పాల్పడే వారి నుండి ఎవరు మోసపోవద్దని, ప్రజలు ఏపీకే ఫైల్స్ డౌన్లోడ్ చేసుకోవద్దని, ఒకవేళ సైబర్ క్రైమ్ బాధితులు అయినట్లయితే వెంటనే 1930 నెంబర్ కు సమాచారం చేరవేయాలని ఆయన చెప్పారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అపరిచిత వ్యక్తులు గ్రామంలో సంచరిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై ప్రజలకు సూచించారు.

# జన సైనికుల అభినందనలు అందుకున్న తహశీల్దార్

- మండల కన్వీనర్ సంతోష్ ఆధ్వర్యంలో సత్కారం

గోరంట్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

గోరంట్ల మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మధునాయక్‌ను మంగళవారం గోరంట్ల జనసేన నాయకులు మర్యాద పూర్వకంగా కలసి సన్మానం చేశారు, అలాగే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి చిలమత్తూరి వెంకటేష్, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యుడు పొగతోట వెంకటేష్, మండల అధ్యక్షుడు సంతోష్, నియోజకవర్గం నాయకుడు అనిల్‌కుమార్, వానవోలు సింగిల్ విండో డైరెక్టర్ నాగేష్, మండల నాయకులు రాఘవేంద్ర, శ్రీనివాసులు, గోవిందప్ప, గాజుల రమేష్, మల్లికార్జున, కమ్మలవాండ్లపల్లి రాజు, శంకర. దేవులచెరువు రమేష్. శివ, తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌ను సన్మానిస్తున్న జనసేన నాయకులు

# ఈనెల 22న ఛలో మంగళగిరి 'చేనేత గర్జన'

- ఉరవకొండలో పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేసిన చేనేతలు



ఛలో మంగళగిరి చేనేత గర్జన పోస్టర్లను విడుదల చేస్తున్న చేనేతలు

ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన ఆదివారం మంగళగిరిలో నిర్వహించనున్న ఛలో మంగళగిరి–చేనేత గర్జన కార్యక్రమానికి చేనేతలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని చేనేత కులాల పెద్దలు పిలుపునిచ్చారు. పట్టణంలోని తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన చేనేత సమావేశానికి ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు బండారు ఆనంద ప్రసాద్, పిల్లలమర్రి నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై చేనేత కులాలైన తొగటవీర క్షత్రియ, దేవాంగ, పద్మశాలి, కుర్ని, స్వకుల సాలె సంఘాల ప్రతినిధులతో కలిసి ఛలో మంగళగిరి–చేనేత గర్జన వాల్ పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 18 చేనేత కులాలు ఐకమత్యంతో ఉంటూ చేనేత ఉనికిని కాపాడుకుంటూ చేనేత కులస్తులు సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలన్నారు. రాజకీయాల్లో చేనేతలకు గుర్తింపునిచ్చి చేనేత జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని, చేనేత వర్గానికి చెందిన శాసన సభ్యులకు చేనేత మంత్రిత్వశాఖను కేటాయించాలని డిమాండ్ చేయనున్నామన్నారు. రాష్ట్రంలో చేనేత కులస్తులు దాదాపు 18 లక్షల మంది ఉన్నారని తెలియజేయడానికి నిర్వహిస్తున్న చేనేత గర్జనకు చేనేతలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపం అధ్యక్షులు పెద్దకోట్ల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు వేల్పుల వాసుదేవుడు, కోశాధికారి బీరే శేఖర్, కుల పెద్దలు వేల్పుల శ్రీనివాసులు, చందా రాము, పెద్దకోట్ల రవి, కృష్ణమోహన్, ప్రభాకర్, వెంకటేష్, దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కటికం మల్లేష్, కుల పెద్దలు నున్నా అశోక్, రెడ్డి నాగరాజు, చంగల కాశీ, చంగల భోజరాజు, నిమ్మల వెంకటరమణ, చంగల మహేష్, ఎం.సి.నాగభూషణం, మిడతల చంద్రమౌళి, చంగల అమరేష్, ఉట్టి ఎర్రిస్వామి, ఉట్టి ధనుంజయ, చంగల సురేష్, కుర్ని సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్, ఉపాధ్యక్షులు బుట్టా తిప్పయ్య, కామారెడ్డి స్వామి, వెంకటేశ్వర్లు, ప్రసాద్, పద్మశాలి సంఘం కుల పెద్దలు రామాంజినేయులు, బసవరాజు, కాసుల ప్రసాద్, స్వకల సాలె సంఘం పెద్దలు వెంకోబరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# పశు మాంస విక్రయ హిందూ వ్యతిరేకులపై చర్యలు తీసుకోండి

- పశువుల వధ చేస్తూ, పశువుల మాంసంను విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి
- ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ సేవా సమితి కమిటీ డిమాండ్
- అధ్యక్షులు జీఎం సురేష్ ఆధ్వర్యంలో నిరసనలు

గోరంట్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గోరంట్ల పట్టణంలోని వారపు సంత ప్రాంతంలో పశువులను వధ చేస్తూ, పశువుల మాంసాన్ని విక్రయిస్తుండటంతో ఆ ప్రాంతంలో దుర్వాసన వస్తోందని, వెంటనే పశువుల మాంసంను వధ చేస్తూ విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ సేవా సమితి కమిటీ అధ్యక్షులు గోరంట్ల మోహన్ సురేష్ ఆధ్వర్యంలో తహశీల్దార్ మధునాయక్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు, గోరంట్ల పట్టణంలో సంత మార్కెట్‌లో జరుగుతున్న గోవుల మాంసం విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ స్థలాన్ని ఖాళీ చేయించాలని వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, బొట్టు శ్రీనివాసులు, నరేష్, వెంకటాచలం, షబ్బీర్, మణికంఠ, రాజునాయక్‌తో పాటు హిందూ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌సిపి గ్రామ కమిటీలను పూర్తి చేయండి

- జిల్లా అధికార ప్రతినిధి వీరన్న

బెలుగుప్ప, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సిపి నేతలు

బెలుగుప్ప వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌సిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 15న గ్రామ కమిటీలను పూర్తి చేయాలని వైఎస్ఆర్‌సిపి జిల్లా అధికార ప్రతినిధి వీరన్న పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో స్థానిక రాష్ట్ర బిసి కోఆర్డినేటర్ చైర్మన్ పాటిల్ శ్రీనివాసులు స్వగృహంలో వైఎస్ఆర్‌సిపి మండల నాయకులుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం చేయడానికి అనుబంధ సంఘాల నాయకుల వల్ల గ్రామ కమిటీలను సమన్వయంతో పని చేయించుకోవాలని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై లేని పోని అబాండాలు వేసిన తిరుపతి వేంకటేశ్వరస్వామి ప్రసాదంపై సుప్రీం కోర్టు, సిబిఐ కీన్ చిట్ ఇచ్చినా, చంద్రబాబునాయుడు అవే ఆరోపణలు కొనసాగిస్తున్నారన్నారు. వైఎస్ఆర్ రాష్ట్ర నాయకులపై దౌర్జన్యాలతో హింసిస్తున్నారని, ప్రజలు కూడా ప్రభుత్వంపై వ్యతిరేకిస్తున్నారని మండల ప్రజలు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మచ్చన్న, పాటిల్ శ్రీనివాసులు, పూల ప్రసాద్, బాబురెడ్డి, నరసింహులు రెడ్డి, పాతన్న, పురుషోత్తం రాజు, సంతోష్‌నాయక్, శ్రీనివాసులు నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ట్రైనీ కలెక్టర్



గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న ట్రైనీ కలెక్టర్

**యాడికి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ట్రైనీ కలెక్టర్ సచిన్ రాహేల్ పరిశీలించారు. యాడికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయిసుమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత అమృత అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కాన్పులకు 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని వారికి తెలియచేశారు. అనంతరం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి అలాగే ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే తప్పక పాటించాలని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న గర్భవతులకు పారిశ్రామికవేత్త రాయలచెరువు రమణారెడ్డి భోజన సౌకర్యం కల్పించారు. ఇందులో భాగంగా హాజరైన గర్భవతులకు ట్రైనీ కలెక్టర్ భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ జుబేదా, పిహెచ్‌ఎన్ శోభాకుమారి, సూపర్‌వైజర్ రాంప్రసాద్‌గౌడ్, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

**పెద్దవడుగూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

పెద్దవడగూరులో మంగళవారం ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు, గ్రామ ప్రజలకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ర్యాలీ సందర్భంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలైతే వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా సహాయ కమిషనర్

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



ఏర్పాట్లపై ఇఒ, అర్చకులతో మాట్లాడుతున్న జిల్లా సహాయ కమిషనర్

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో చేపడుతున్న మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను మంగళవారం అనంతపురం జిల్లా సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆయన ఆలయ ఈఒ రామాంజనేయులు, పాలకమండలి సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డివిజన్ తనిఖీ అధికారి వన్నూర్‌స్వామి, అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మ, రవిశర్మ, నందుస్వామి, మహాదేవశర్మ, నందీశర్మ, తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు భోజనసౌకర్యం


**యాడికి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



భోజనం వడ్డిస్తున్న రంజిత్‌కుమార్

మండలంలోని రాయల చెరువు ప్రభుత్వాసుపత్రిలో వైద్యపరీక్షల నిమిత్తం వచ్చిన గర్భవతులకు మంగళవారం లయన్ రంజిత్‌కుమార్ లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో భోజనసౌకర్యం కల్పించారు. గత 6 సంవత్సరాల నుంచి ఆయన ప్రతి నెలా తన తల్లి దండ్రుల జ్ఞాపకర్థం గర్భవతులకు భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు డాక్టర్ అప్పయ్య, వైద్య సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ రంజిత్ కుమార్, మాదలనగేష్, ప్రసాద్, ఇస్మాయిల్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## రహదారికి మరమ్మతులు



మరమ్మతులు చేపట్టిన దృశ్యం

**వార్త ప్రభావం**

**యల్లనూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

మండలంలోని పాతపల్లి గ్రామ సమీపంలో రహదారి పక్కనే పెద్దగుంత ఏర్పడి ప్రమాదకరంగా వుండడంపై వార్త పత్రికలో "ఆదమరిస్తే అంతే సంగతులు" అన్న వార్తను ప్రచురించడం జరిగింది. దీంతో ఆర్అండ్‌బి అధికారులు స్పందించారు. రహదారికి ఒకవైపు వున్న ముళ్లకంపలను తొలగించి రోడ్డుకు మట్టిని తోలించి వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా మరమ్మతులు చేపట్టారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కోనవీరాంజనేయస్వామికి విశేషపూజలు

**తాడిపత్రిరూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన శ్రీకోనవీరాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. మాఘమాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా శ్రీరంగనాథస్వామి, శ్రీషిరిడిసాయిబాబాను దర్శించుకుని పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులు అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు.



## అవగాహన సరే..అవస్థల సంగతేంటి..?



వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్న రైల్వే పోలీసులు

**యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి10, ప్రభాతవార్త**

యాడికి-రాయలచెరువు మధ్యన ఉన్న రైల్వే గేటు వద్ద ఆగిన వాహన చోదకులకు సోమవారం రైల్వే పోలీసులు అవగాహన కల్పించారు. వాహన చోదకులు రైల్వే గేట్ల వద్ద పాటించాల్సిన నియమాలు, నిబంధనలపై ఆయన పలు సూచనలు చేశారు. రైల్వే గేటు కింద ద్విచక్రవాహనాలను దూర్చి వెళ్లరాదని, గేటుకు 10 అడుగుల దూరంలోనే వాహనాలను ఆపి ఉంచాలని, రైల్వే చట్టాలు చాలా కఠినంగా ఉంటాయని వారు వివరించారు. ఈ సందర్భంగా పలువురు వాహన చోదకులు అవగాహన బాగానే ఉంది. మా అవస్థల సంగేతేంటో చూడమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఒక గంటలో దాదాపు 10 సార్లు గేటు వేస్తూ, తీస్తూ ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7 గంటల లోపు దాదాపు 100 సార్లు గేటు వేస్తూ తీస్తూ ఉంటే మా బాధలు ఎవరితో చెప్పుకోవాలని కొందరు ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. గేటు వేసిన ప్రతి సారీ గేటుకు ఇరు వైపులా వందలాది మంది ప్రయాణికులు అర గంటకు పైగా వేచి చూడాల్సి వస్తోందన్నారు. ఇక్కడ పై వంతెన నిర్మాణం హామీలకే పరిమితం చేయకుండా సాధ్యమైనంత త్వరగా నిర్మించి ఈ అష్టకష్టాల నుంచి గట్టెక్కించాలని స్థానికులు కోరుతున్నారు.

## శ్రీశైలం లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం

**-అనంతపురం జిల్లా సహాయ కమిషనర్ గంజి మల్లికార్జునప్రసాద్**

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా సహాయ కమిషనర్ గంజి మల్లికార్జునప్రసాద్

గత రెండు రోజుల క్రితం శ్రీశైలంలో శివభక్తులు స్వామివారి దర్శనానికి వెళ్లేటప్పుడు తోపులాట చోటు చేసుకుందని రద్దీగా వున్న ప్రముఖ ఆలయాల్లో అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు దేవాదాయశాఖ అనంతపురం జిల్లా సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం తాడిపత్రిలోని శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వన్నూర్‌స్వామితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. శ్రీశైలంలో జరిగిన సంఘటనను దృష్టిలో వుంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా వున్న ప్రముఖ ఆలయాల్లో పండుగలను పురస్కరించుకుని భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చేందుకు అవకాశం వుంటుందని తోపులాట జరగకుండా స్వామివారిని దర్శించుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని వీడియోకాన్ఫరెన్స్‌లో ఆదేశించారన్నారు. రద్దీగా వున్న ఆలయాల్లో భక్తుల తోపులాట జరగకుండా ప్రశాంతంగా దర్శనం చేసుకునేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఆయా ఆలయ కమిటీల వారు తమ సూచనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారని ఆయన తెలియచేశారు.

## ప్రారంభమైన బుగ్గరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



గోపూజ నిర్వహిస్తున్న దృశ్యం, పూజలో పాల్గొన్న కమిటీ చైర్మన్

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవార్ల బ్రహ్మోత్సవాలు మంగళవారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం అలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే గోపూజ, ఆలయ ప్రదక్షణ, యాగశాల ప్రవేశము. విఘ్నేశ్వరపూజ, శైవశుద్ధి పుణ్యాహవాచనము, పంచగవ్య ప్రాశన, ప్రోక్షణ, శైవ త్రిశూలాస్త్రపూజ, నీరాజనం, గణపతిపూజ, పుణ్యాహవచనము, దీక్షాస్వీకరణ, అఖండస్థాపన, మృత్సంగ్రహణము, అంకురారోపణ, నీరాజనం, మంత్రపుష్పం, చతుర్వేదస్వస్తి, తీర్థప్రసాద వినియోగం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు కుంకుమార్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, ఆలయ సిబ్బంది విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

**కదిరి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని మంగళవారం సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో కదిరి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీ స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నుంచి వేమా రెడ్డి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, జీ మాన్ సర్కిల్ మీదుగా రాయలసీమ కూడలి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జివిఎల్ నరసింహులు మాట్లాడుతూ.. కార్మికులకు నష్టం జరిగే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయానలి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని, మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకుని ఉపాధిహామీ చట్టాన్ని యదావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బాబ్‌జాన్, జగన్‌మోహన్, నాయకులు తిరుపాల్, జనార్ధన్, శివ, ఫకృద్దీన్, సుధాకర్‌రెడ్డి, అంగన్‌వాడీ నాయకురాలు సుజాత, హరిప్రియలు పాల్గొన్నారు.

## సమ్మెకాలపు వేతనం మంజూరు

**అనంతపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా గత సంవత్సరం జులై 25 నుంచి 10 రోజులపాటు మున్సిపల్ కార్మికుల సమస్యలపై పోరాటం చేసిన కార్మికకులకు ప్రభుత్వం వేతనాలు మంజూరు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పోరాటఫలితంగా సిఐటియు ఆధ్వర్యంలో ఈ ఆందోళన చేపట్టిందని తద్వారా 3500 రూపాయలు వేతనం పెంచిందని మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షుడు గోపాల్ వెల్లడించారు.

## మర్రిమాను ఉత్సవాలు అదరహో అనిపించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

మర్రిమాను ఉత్సవాలు అదరహో అనిపించే విధంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన తిమ్మమ్మ మర్రిమాను ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ ప్రసిద్ది గాంచిన తిమ్మమ్మ మ ర్రిమాను ఉత్సవాలు ఈ నెల 14 నుంచి 16వరకు శివరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే ఉత్సవాలకు భక్తాదులు, పర్యటకులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని కావున అధికారులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

## బిజెపి కార్యకర్తల సమావేశం

**అమడగూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



సమావేశానికి హాజరైన వారు

బిజెపి పార్టీ బలోపేతానికి అధ్యక్షుని ఆధ్వర్యంలో మంగళవారం కార్యకర్తల సమావేశాన్ని ఆమడగూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వేమనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులుగా కరిమిరెడ్డి విశ్వనాథరెడ్డిని ఎంపిక చేసినట్లు నాయకులు తెలిపారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా బిజెపి అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చిందని దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు ప్రతి ఒక్కరికి రైతులకు వ్యాపారస్తులకు వాహనదారులకు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు శరత్‌కుమార్‌రెడ్డి, జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు దేశాయి జయచంద్రరెడ్డి, సురేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గంగులప్ప, సీనియర్ నాయకులు మేకల శ్రీనివాసులు, ఐ.రాము, ఓబిసి అధ్యక్షులు తిప్పన్నా, హరి, డి.వెంకటనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, ఆదినారాయణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలకు ఆహ్వానం



తహశీల్దార్‌కు ఆహ్వానపత్రిక అందచేస్తున్న దృశ్యం

**అమడగూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

ఓడిచెరువు మండలం ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సన్నిధానం ఆవరణలో శివాలయం వద్ద మహాశివరాత్రి, నవగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు హాజరు కావాలని నిర్వాహకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి మంగళవారం అమడగూరు మండల తహశీల్దార్ రామనాథరెడ్డికి ఆహ్వానపత్రిక అందచేశారు. అయ్యప్పస్వామి సన్నిధానం ఆవరణలోని శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా 15,16 తేదీల్లో నిర్వహించే శివుడి చెంతనే భక్తుడు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ ఉత్సవాలకు హాజరు కావాలని శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణజ్యోతి రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ రామనాథరెడ్డికి ఆహ్వానపత్రిక అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు, లైన్‌మెన్ రవి పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమం

**గాండ్లపెంట ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైద్య అధికారి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ గర్భవతులు ఆరోగ్య మరియు భద్రతను నిర్ధారించడానికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని గర్భిణి స్త్రీలు వారి కుటుంబ సభ్యులకు కీలకమైన సమాచారాన్ని ప్రతివానికి ముందు సందర్శించిన సమయంలో సంరక్షణ నాణ్యతను మెరుగుపరచుకోవడానికి అన్ని రక్తన మూణాలను స్కానింగ్ రక్తపోటు గర్భధార మధుమేహం మొదలైన రక్తకనమూలాలను పరిస్థితులకు అనుగుణంగా చేయించుకోవాలని గర్భవతులకు తెలియజేశారు అందించిన సేవలకు సంబంధించి సరైన డాక్యుమెంటేషన్ ప్రసవానికి ముందు సందర్శనలో తప్పిపోయిన గర్భిణీ స్త్రీలకు అదనపు ప్రసూతి వైద్య చరిత్ర మరియు ప్రస్తుత క్లినికల్ పరిస్థితిలో ఆధారంగా ప్రమాదకర గర్భాలను గుర్తించడం వరుస జాబితా చేయడం తగిన జనన ప్రణాళిక మరియు సంక్లిష్టత సందితత పూజాకాహార లోపం ఉన్న మహిళలకు ముందస్తు నిర్ధారణ తగినంత మరియు సముచిత నిర్వహణపై ప్రత్యేక దృష్టి ప్రారంభ గర్భధారణ పై ప్రత్యేక దృష్టి పెట్టడం ప్రత్యేక సంరక్షణ అవసరమని తెలియపరిచి ఆరోగ్య కేంద్రంలో 68 మంది గర్భిణీ స్త్రీలకు అవసరమైన రక్త పరీక్షలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## కదిరి జట్టుపై తాడిపత్రి జట్టు విజయం

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



సత్తాచాటిన క్రీడాకారులు

అనంతపురంలోని ఆర్డీటి స్టేడియంలో జరుగుతున్న జిల్లా స్థాయి అండర్-12 శ్రీనివాసులు మెమోరియల్ టోర్నమెంట్‌లో కదిరి జట్టుపై తాడిపత్రి జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న తాడిపత్రి జట్టు నిర్ణీత 25 ఓవర్లలో 183 పరుగులు సాధించి ఒక వికెట్ కోల్పోవడం జరిగింది. జట్టులోని ఓపెనర్ హన్సికరెడ్డి 86 పరుగులు, కార్తీక్ 55 పరుగులు సాధించారు. కదిరి జట్టుని 127 పరుగులకు కట్టడి చేశారు. తాడిపత్రి జట్టులోనే హర్షిత్ కన్నా 5 ఓర్లు వేసి మూడు వికెట్ల సాధించాడు. అలాగే హాఫీజ్ రెండు వికెట్లు సాధించాడు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన వారిని కోచ్ భార్గవ్, తాడిపత్రి క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ సాదిక్‌వలి, ఓంకారం క్రికెట్ అకాడమీ పురుషోత్తం, స్ప్రాట్లైట్ క్రికెట్ అకాడమీ రమేష్, కిడ్స్ కేవ్ అకాడమీ కోచ్ పవన్ సరస్వతి స్కూల్ పిఎటి రమణ, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

## ప్రతి రోజూ ట్రాక్టర్లు 3 ట్రిప్పుల చెత్తను తరలించాలి.

**ఇన్‌ఛార్జ్ కమిషనర్ రాజశేఖర్**

**అనంతపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న అధికారులకు ప్రతి రోజూ 3 ట్రిప్పుల చెత్తను తరలించాలని సంబంధిత పారిశుద్ధ్య పర్యవేక్షణ అధికారులకు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో ఆదేశాలు జారీచేశారు. ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే సంబంధిత పర్యవేక్షణ అధికారులను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కాపర్ వైర్ చోరీ కేసుల్లో ముద్దాయి అరెస్ట్

**- ఓడీసి పోలీసులను అభినందించిన ఎస్పీ సతీష్ కుమార్**

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**



కేసు వివరాలు వెల్లడిస్తున్న సిఐ, ఎస్షై

వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని కాపర్ వైరును దొంగిలించి సొమ్ము చేసుకుంటున్న ముఠా సభ్యుల్లో తప్పించుకు తిరుగుతున్న మండలంలోని మామిళ్లకుంట్లపల్లి గ్రామానికి చెందిన నగిరిగేరి గంగరాజును అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు సిఐ శ్రీనివాసులు, ఎస్సై మల్లికార్జునరెడ్డిలు వెల్లడించారు. స్థానిక పోలీస్ స్టేషన్ మంగళవారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగరాజుపై పలు పోలీస్ స్టేషన్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం చేసిన 27 కేసులు నమోదై ఉన్నాయన్నారు. 6 మంది ముఠా సభ్యులుగా ఏర్పడి ట్రాన్స్‌ఫార్మర్లను పొగలగొట్టి అందులోని కాపర్ వైరు , ఇంధనం చోరీ వీరి ఇతివృత్తంగా మార్చుకున్నారన్నారు. ఈ ముఠాలోని 5 మందిని ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండుకు పంపామన్నారు. నగిరిగేరి గంగరాజు కోసం ఓడిసి ఎస్సై మల్లికార్జునరెడ్డి సిబ్బంది మూడు నెలలుగా గాలిస్తున్నారన్నారు. ఈ క్రమంలో మంగళవారం డబురువారిపల్లి వద్ద ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై మరియు సిబ్బంది వెళ్లి గంగరాజును అరెస్ట్ చేశారన్నారు. అతని నుండి దాదాపు 50 కేజీల కాపర్ వైరును స్వాధీనం చేసుకుని ముద్దాయిని కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ముద్దాయి అరెస్ట్ చేయడంలో కీలకపాత్ర పోషించిన ఎస్సై మల్లికార్జునరెడ్డి, సిబ్బందిని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, సిఐ శ్రీనివాసులు అభినందించారు. ప్రజల భద్రతే పోలీసుల కర్తవ్యం అన్నారు.

## ఆకుతోటపల్లి లో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను తనిఖీ చేసిన ఎంపీడీవో

**అనంతపురం రూరల్,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఎంపీడీఓ

అనంతపురం రూరల్ మండలం అకుతోటపల్లి పంచాయతీలో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను ఎంపీడీఓ దివాకర్ పంచాయతీ అభివృద్ధి అధికారి మల్లికార్జునతో కలిసి తనిఖీ చేసి, సర్వే వివరాల గురించి సచివాలయ సిబ్బందిని ఆరాతీశారు. సర్వేలో కుటుంబంలోని వారి వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని ఎంపీడీఓ సూచించారు. ఒక్క సర్వే నిర్వహించడానికి ఎంత సమయం పడుతుందని సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఒక సచివాలయ ఉద్యోగి రోజుకు 10 గృహాలను సర్వే చేయాలని ఆదేశించారు. అనం తరం ఆయన ఆకుతోటపల్లి, ఇటుకలపల్లి కక్కలపల్లి కాలనీ పంచాయతీలలో పర్యటించి గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ పనులను పరిశీలించి, ప్రతిరోజు ఇంటి వద్దకు వచ్చి పంచాయతీ కార్మికులు తడి పొడి చెత్త సేకరణ చేస్తున్నారా లేదని గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలనుంచి సేకరించిన తడి పొడి చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి నిలువ చేయాలని పంచాయతీ కార్మికులకు ఆయన తెలియజేశారు. అదేవిధంగా గ్రామా లలో పన్ను వసూలు ఏ విధంగా జరుగుతున్నాయి అనే విషయాలను ఆయన బిల్ కలెక్టర్ ను వివరాలు అడిగి తెలుసుకుని, ఈనెల 15వ తేదీ లోపల ప్రతి ఒక్కరూ 100 శాతం పన్నులు వసూలు చేయాలని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు మల్లికార్జున, ఇటుకలపల్లి పంచాయతీ అభివృద్ధి అధికారి మల్లికార్జున, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం మన్నిల మరియు ఉప్పరపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమంమండలవ్యవసాయ అధికారి ఏ.వెంకట్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్లో సాగుచేసిన వేరుశనగ పంట నందు పంటలు ఊడలు దిగు దశనందు ఎకరాకు 200 కేజీలుజిప్సంవేసుకున్నట్లయితే పొలం బాగా గుల్ల పారీ ఊడలు ఎక్కువగా వచ్చి, ఎక్కువ దిగుబడి వచ్చి, కాయ సైజు నాణ్యతగా ఉండి నూనె శాతం కూడా పెరుగును అని తెలియజేయడం జరిగినది. రాగి పంటలో షూట్ బోరర్ గమనించి దాని నివారణ చర్యలు గురించి తెలిపారు. అలాగే ప్రతి రైతు ఫార్మర్ యాప్ ను లింకు ద్వారా ప్రతి రైతు ఇన్స్టాల్ చేసుకోవాల్సిందిగా కోరుచున్నామన్నారు. అలాగేప్రతి రైతు మీకు దగ్గరలో గల రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. అలాగే ప్రతి రైతు రబీ సీజన్ నందు సాగుచేసిన పంటను క్రాప్, బుకింగ్, చేసుకోవాల్సిందిగా కోరడమైనది ఇక మీదట ప్రతి రైతు కూడా మీరు తమ పంటను మీరే నమోదు చేసుకోవచ్చాన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు బి.మురళీకృష్ణ, భాగ్యశ్రీ, గ్రామ ఉద్యాన సహాయకులు జయ చంద్ర రెడ్డి, ఎంపీఈఓ అపర్ణ ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వివాహ విముక్తి రథాన్ని ప్రారభించిన తహసిల్దార్

**నల్లచెరువు ఫిబ్రవరి: 10, ప్రభతవార్త**



బాల్య వివాహాల వాహన మిత్ర వాహనం గురించి వివరిస్తున్న ఎస్సై మక్బూల్ అహ్మద్

మండల కేంద్రంలో తాసిల్దార్ రవి నాయక్ బాల్య వివాహ విముక్తి రథాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రవి నాయక్ జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎస్సై మక్బుల్ భాష మాట్లాడుతూ బాలుడికి 21 సంవత్సరాలు బాలికకు 18 సంవత్సరాలు నిండకుండా బాల్య వివాహం చేస్తే తల్లిదండ్రులతో పాటు, ఫోటోగ్రాఫర్లు, పురోహితులు, కళ్యాణ మండపం వారు, విషయం తెలిసిన అధికారులు పెళ్లి ఆపుకపోయినా వీళ్ళందరూ బాల్య వివాహ చట్టం కింద రెండేళ్ల జయలశిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా విధిస్తారని ఎస్సై మూగు బుల్ బాషా తెలిపారు వివాహానికి వ్యతిరేకంగా ప్రచారం కల్పించడంలో ఈ వాహనం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో , ఎంఈఓ తిరుపాల్ నాయక్ ,డిటి వెంకటరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ హరిత, వీఆర్వో సుశీల, దశరథ రామయ్య నాయుడు, ఆంజనేయులు, రెవెన్యూ సిబ్బంది. పాల్గొన్నారు.

04ATP10_04ATP10.qxd 10-02-2026 PM 10:46 Page 1



# స్కిల్ హబ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

బుక్కపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుక్కపట్నం శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఏర్పాటుచేసిన స్కిల్ హబ్ ని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ మంగళవారం సందర్శించారు. దీనిలో భాగంగా స్కిల్ హబ్ లో ఎటువంటి నైపుణ్య శిక్షణలు జరుగు తున్నాయి, వాటికి కావాల్సిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ ని పరిశీలించారు. స్కిల్ హబ్ లో ఇప్పటివరకు జరిగిన శిక్షణలు, ఏ ఏ రంగాలలో శిక్షణలో జరిగాయి, వాటి యొక్క ఉపాధి అవకాశాలను పరిశీలించి, యువతకు ఉపయో గపడే విధంగా, ఫ్యూచర్ స్కిల్స్ ఉపాధి అవకాశాలు కల్పించాలని, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారికి ఆదేశించారు. శిక్షణానంతరం వారికి మంచి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. అదేవిధంగా యువతీ యువకులకు ప్రస్తుతం ఉన్నటు వం టి ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్, మరియు వివిధ రకాల సాఫ్ట్వేర్ కోర్సులపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ అవకాశాల ను ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటు చేసినటు వంటి స్కిల్ హబ్‌లో శిక్షణ పొందేలా యువతీ యువకులను ప్రేరేపించి, వారి నైపుణ్యాలను పెంపొందించి, ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీనివాస్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ విజయ భారతి తదితరులు పాల్గొన్నారు.



సంస్థ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

# మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయండి

## - ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గంలోని గిన్నిస్ బుక్ రికార్డులకు ఎక్కిన తిమ్మమ్మ మర్రిమాను వద్ద ఈ నెల 14, 15, 16 తేదీలలో జరిగే తిమ్మమ్మ ఉత్సవాల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. తిమ్మమ్మ మర్రిమాను వద్ద ప్రతియేటా నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలు పెద్ద ఎత్తున అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇషా ఫౌండేషన్‌వారి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, వారి సౌజన్యంతో నిర్వహిస్తున్నామన్నారు. కావున మహాశివరాత్రి ఉత్సవాల్లో నియోజకవర్గ వ్యాప్తగానే కాక ఇతర జిల్లాల నుంచి ప్రతి ఒక్కరు పాల్గొనాలని కందికుంట కోరారు. సమావేశంలో ఇషా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

# పరిటాల వారి కొబ్బరి తోటలో భారీ దిగుబడులు

## - పరిటాల రవి హయాంలో మూడు రకాల కొబ్బరి తోటలు సాగు - అప్పట్లోనే కొబ్బరి సాగుకు అవార్డులు సాధించిన పరిటాల రవి - మరోసారి భారీ దిగుబడులపై పరిటాల సునీత సంతోషం

రామగిరి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

రామగిరి మండలం వెంకటాపురంలోని పరిటాల వ్యవసాయ క్షేత్రంలో సాగుచేసిన కొబ్బరి తోటల నుంచి భారీ దిగుబడి వచ్చిందని ఎమ్మెల్యే పరిటాల సునీత సంతోషం వ్యక్తం చేశారు. తన నివాసంలో కొబ్బరికాయ లను చూపిస్తూ తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిటాల రవి హయాంలో తమ వ్యవసాయ క్షేత్రంలో మూ డు రకాల కొబ్బరి పంటను సాగు చేశారని, అప్పట్లో మంచి దిగుబడులు రావడంతో అవార్డులు కూడా వచ్చాయని అన్నారు. ఇప్పుడు తాజాగా మరో సారి కొబ్బరి తోటల నుంచి భారీ దిగుబడి వచ్చిందని ఆమె అన్నారు. మొదటి నుంచి తమ కుటుంబానికి వ్యవసాయం అంటే ఎంతో ఇష్టమని.. ఇలా పంటల నుంచి నాణ్యమైన దిగుబడులు రావడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు.



కొబ్బరి తోటలో దిగు బడిని చూపుతున్న పరిటాల సునీత

# బంగారు బాలమురళీ కృష్ణపై పిడి యాక్టు నమోదు

## - మీడియా సమావేశంలో డిఎస్పీ

కదిరి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

కదిరి పట్టణంలోని పూల బజారుకు చెందిన బంగారు బాలమురళీ కృష్ణ అలియాజ్ బాలు (24)పై పిడి యాక్టు నమోదు చేసినట్లు కదిరి డిఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అందుకు సంబంధించిన వివరాలను డిఎస్పీ తెలిపారు. బాలమురళీ కృష్ణపై పలు నేరాల్లో అతన్ని అరెస్టు చేసి జైలుకు పంపినప్పటికీ బెయిల్‌పై విడుదలై బయటికి వచ్చినప్పుడు అతనిలో మార్పు రాకపోవడంతో కదిరి పట్టణ, కదిరి రూరల్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో తీవ్ర నేరాకలు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2024 సంవత్సరంలో రౌడీ షీట్ ఓపెన్ చేసి పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. సత్ప్రవర్తననిమిత్తం ఏప్రిల్ 2024న స్థానిక తహశీల్దారు వద్ద ఒక సంవత్సర కాలానికి, రూ.లక్షకు బైండోవర్ చేయడం జరిగిందన్నారు. అయినా అతనిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాలుపై పిడి యాక్టు ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు నివేదికలు ఇవ్వడంతో కలెక్టర్ల ఉత్తర్వుల మేరకు రౌడీ షీటర్ బాలమురళీకృష్ణపై పిడి యాక్టు నమోదు చేసి సెంట్రల్ జైలుకు తరలించామన్నారు. అలాగే గతంలో కదిరిలో తీవ్ర నేరాలకు పాల్పడి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న అబూబకర్, కౌలేపల్లి అంజాన్‌ఖాన్‌పై పిడి యాక్టు అమలు చేసి జైలుకు పంపామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా ఉపేక్షించమని డిఎస్పీ హెచ్చరించారు. సమావేశంలో పట్టణ సిఐ డివి.నారాయణరెడ్డి, ఎస్ఐ బాబ్‌జాన్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎస్పీ శివనారాయణస్వామి

# తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

## రహదారిపై ఖాళీ బిందెలతో ధర్నాచేస్తున్న మహిళలు

వజ్రకరూరు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలంలోని కొండ గ్రామంలో మంగళవారం తాగునీటి కోసం మహిళలు ఖాళీ బిందెలను రోడ్డుపై అడ్డంగా ఉంచి ధర్నా చేపట్టారు. వేసవికాలం ప్రారంభం కాకముందే గ్రామంలో తీవ్రతాగునీటి ఎద్దడి మొదలైంది. 5, 6, 7 వార్డులలో గత కొన్ని రోజులుగా తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులకు చెప్పిన పట్టించుకోకపోవడంతో మహిళలు గుంతకల్లు వజ్రకరూరు ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా కు దిగారు. దీంతో రహదారిపై కిలోమీటర్ల మేరా ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. పాలకవర్గ సభ్యులకు సంపాదనపై ఉన్న దృష్టి ప్రజల దాహార్తినితీర్చడం పై లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్య సాయి మంచినీటి కనెక్షన్లను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడంతోనే సమస్య మొదలైనట్లు వారు ఆరోపించారు. ఉన్నతాధికారులతో చర్చించి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ హామీ ఇవ్వడంతో మహిళలు ధర్నాని విరమించారు. పోలీసులు చేరుకొని వాహనాలను మళ్ళించి, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.



రహదారిపై ఖాళీ బిందెలతో ధర్నాచేస్తున్న మహిళలు

# కరెంటోళ్ల జనం బాట..ప్రయోజనం నీటి మూట..!

యాడికి(తాడిపత్రి),ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :

విద్యుత్తు ప్రమాదాల నివారణ కోసం విద్యుత్తు శాఖ చేపట్టిన కరెంటోళ్ల జనం బాట ఒట్టి నీటి మూటేనని తెలిసిపోతోంది. మండల పరిధిలోని తిప్పారెడ్డిపల్లిలో మనిషికి అందేంత ఎత్తులో వేలాడుతున్న విద్యుత్తు తీగల సమస్యపై పలు సార్లు విన్నవించినా ప్రయోజనం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా రైతులు ట్రాక్టర్లలో పశుగ్రాసం తరలిస్తున్న సందర్భంలో విద్యుత్తు తీగలు తాకి బూడిద కావడం పట్ల కూడా గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం రామచంద్రారెడ్డి అనే రైతు తన పొలంలో నుంచి పశుగ్రాసం తరలిస్తుండగా కిందికి వేలాడుతున్న తీగలు తాకి మొత్తం పశుగ్రాసం దగ్ధమైంది. ఈ పరిస్థితిని చూసిన రైతులు, గ్రామ స్థులు విద్యుత్తు శాఖ జనం బాట ప్రచారాన్ని తప్పు పడుతున్నారు. చిత్తశుద్ధి లేని ప్రచారాలతో ప్రయోజనం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. మంగళవారం బోగాలకట్టలో నిర్వహించా ల్సి న జనం బాట కార్యక్రమం కూడా అధికారులు గైర్హాజరవడంతో రద్దవడం విశేషం.



మనిషి ఎత్తులో వేలాడుతున్న విద్యుత్తు తీగలు చూపుతున్న గ్రామస్థులు



తక్కువ ఎత్తులోని తీగలు తగిలి బూడిదైన ట్రాక్టరులోని పశుగ్రాసం

# రాష్ట్రీయ మిలిటరీ స్కూల్‌కు రఘు సైనిక్ స్కూల్ విద్యార్థి ఎంపిక

## - డైరెక్టర్లు రాఘవేంద్ర, గురు ప్రసాద్ కృషికి ప్రశంసలు

ఆనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో రఘు సైనిక్ స్కూల్ విద్యార్థి అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. బెంగళూరులోని రాష్ట్రీయ మిలిటరీ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన పరీక్షలో ఈ పాఠశాలకు చెందిన తేజ్ కుమార్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు రాఘవేంద్ర, గురు ప్రసాద్ మాట్లాడుతూ..విద్యార్థి తేజ్ కుమార్ క్రమశిక్షణతో కూడిన కఠిన శ్రమ, పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు.

జాతీయ స్థాయి పోటీని తట్టుకుని, ప్రతిష్ఠాత్మకమైన మిలిటరీ స్కూల్‌లో సీటు సాధించడం పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణమని వారు పేర్కొన్నారు. తేజ్ కుమార్ (6వ తరగతి ప్రవేశం) రాష్ట్రీయ మిలిటరీ స్కూల్, బెంగళూరు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం తల్లిదం డ్రులు తేజ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులను రక్షణ దళాలలో ఉన్నత స్థానాలకు చేర్చేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యయమని డైరెక్టర్లు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

# పిఆర్‌టియు అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా పిఆర్‌టియు ఆవిర్భావ వేడుకలు

అనంతపురం నూ ్యటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

పిఆర్‌టియు సంఘం ఆవిర్భవించి ఈనాటికి 56 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం పట్టణంలో అరవిందనగర్ బిసి బాలికల హాస్టల్‌లో పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా పిఆర్‌టి నాయకులు మాట్లాడుతూ.. పిఆర్‌టియు సంఘానికి ఒక ఘన చరిత్ర ఉంది అని, అప్రెంటీస్ రద్దు, నోషనల్ ఇంక్రిమెంట్స్ సాధన, మహిళా మణులకు మెటర్నిటీ సెలవులు, చైల్డ్ కేర్ లీవ్స్, పిఆర్‌సి, 010 సాలరీస్, పెటర్నిటీ లీవ్‌లు, జడ్పి ఉపాధ్యా యులకు గెజిటెడ్ హోదా, జిఓ 40, సర్వీస్ రూల్స్ తీసుకొని రావడానికి ఆవిరాళ కృషి తదితర సౌకర్యాలు కల్పించిన ఘనత పిఆర్‌టియుకు ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.తిమ్మారెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు టి.చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఏ.కేశవరెడ్డి నాయకులు రామమూర్తి, చిదం బరెడ్డి, ఆనంద్‌రెడ్డి, బాబయ్య, వేమారెడ్డి రంగారెడ్డి, శ్రీరాము లు, వెంకట నారాయణరెడ్డి, వైసీ.ప్రసాద్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రంగస్వామి, సూర్య చంద్రా రెడ్డి, తిరుమలరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామ్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

# కళ్యాణదుర్గం అభివృద్ధిలో లక్ష్మీదేవి సేవలు అజరామరం

## - నేడు 15వ వర్ధంతి వేడుకలు

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యురాలు శ్రీమతి లక్ష్మీదేవి సేవలు నేటికీ అజరామరమని పలువురు నేతలు కొనియాడారు. ఆమె 15వ వర్ధంతిని పురస్కరించుకుని ఒక కథనం. కళ్యాణదుర్గం పేరులో "కళ్యాణం" అనే మాట ఉన్నా వెనుకబాటుతనంలో కొట్టుమిట్టా డుతూ, కనీసం వీధి దీపాలు కూడా లేని రోజుల్లో ప్రజా ప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి లక్ష్మీదేవి, కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాట పట్టించిన మహనీయురాలని నేతలు గుర్తు చేశారు. విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటు ద్వారా గ్రామగ్రామాన వెలుగులు నింపడమే కాకుండా, చెరువుల మరమ్మత్తులు, భూగర్భ జలాల అభివృద్ధి ద్వారా వ్యవసాయానికి జీవం పోసిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. 1972లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన లక్ష్మీదేవి, జిల్లా తొలి మహిళా గ్రాడ్యుయేట్‌గా కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి ఎన్నికై రెండుసార్లు మంత్రి పదవులు చేపట్టారని తెలిపారు. అప్పటి తక్కువ రాష్ట్ర బడ్జెట్ పరిస్థితుల్లోనూ, వివిధ శాఖల మంత్రులను ప్రత్యేకంగా నియోజకవర్గానికి ఆహ్వానించి ప్రాంత వెనుకబాటుతనాన్ని వివరించి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సాధించిన దూరదృష్టి గల నాయకురాలిగా ఆమె చరిత్రలో నిలిచిపోయారన్నారు. మాతా–శిశు సంక్షేమానికి బాటలు వేసిన ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ స్కీం రూపకల్పనలో కీలక పాత్ర పోషించి, అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఆశీస్సులతో దేశవ్యాప్తంగా అమలయ్యేలా చేసిన ఘనత కూడా లక్ష్మీదేవిదేనని తెలిపారు. అలాగే మండల కేంద్రాల్లో పోలీస్ స్టేషన్లు, ఆర్టీసీ బస్టాండ్లు, నియోజకవర్గ కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్ అండ్ బీ అతిథిగృహం, పేదలకు నివాస స్థలాల కేటాయింపుతో పేదల గుండెల్లో నిలిచిపోయిన నాయకురాలిగా ఆమె గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో ఆమె చూపిన నిబద్ధత నేటికీ ఆదర్శమని, కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఎదిగి అత్యున్నత సీడబ్ల్యూసీ పదవిని చేపట్టడం కళ్యాణదుర్గానికి గర్వకారణమని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ వర్ధంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని శ్రీధర్, చందన శివాజీ, కరణం తిప్పేస్వామి, చల్లా రాజశేఖర్ చౌదరి, చల్లా కిషోర్ కుమార్ చౌదరి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు విజ్ఞప్తి చేశారు.



మాజీ మంత్రి, సీడబ్ల్యూసీ సభ్యురాలు శ్రీమతి లక్ష్మీదేవి ఫైల్ ఫోటో

# బోరు బిట్ల ధరల మంట రైతులపై ఖర్చుల భారం !

## - ఆందోళన బాట పట్టిన బోర్ వెల్ యజమానులు !

రాప్తాడు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

బోరు డ్రిల్లింగ్ బిట్లు రోజురోజుకీ వేలల్లో పెరిగిపోతుండడం వలన పాత ధరలకు బోర్లు వేయాలంటే వ్యాపారస్తులు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని జిల్లా బోర్ వెల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.భాస్కర్ నాయుడు పేర్కొన్నారు. రాప్తాడు మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారి ప్రక్కన గ్రౌండ్‌లో ఉమ్మడి జిల్లా బోర్ వెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా అధ్యక్షులు ఎన్.భాస్కర్ నాయుడు మాట్లాడుతూ.. గతంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులకు ప్రజలకు తక్కువ ధరకు లారీ బోర్ వెల్స్ ద్వారా బోర్లు వేసే వాళ్ళము. బోర్లు వేసే బిట్టుకు అవసరమయ్యే రా మెటీరియల్ యామర్ ధరలు పెరగడంతో 6.5 ఇంచుల బిట్టు ధర జనవరి నెలలో రూ.20000 ఉండగా ప్రస్తుతం అదే డ్రిల్లింగ్ బిట్టు ధర రూ.40000 వేలు నుండి రూ.55000 ఉంది. ఉన్న ఫలంగా బిట్లు ధరలు పెరుగుతూ ఉండటంతో బోర్ వెల్స్ నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు.

గతంలో రైతులకు ప్రజలకు ఒక బోరు వెయ్యాలంటే ఒక్క అడుగు రూ.85 నుండి రూ.100గా తీసుకునే వాళ్ళము. ఇప్పుడు ఆ పాత ధరకు బోరు వెయ్యలేకపోతున్నాము. ఎందుకంటే బిట్లు ధరలు పెరగడంతో బోర్ వెల్స్ నిర్వాహకులకు గిట్టుబాటు కావడం లేదు. మరియు భారీగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. అయినా కానీ ఉమ్మడి జిల్లా రైతులు ప్రజల మీద భారం ఎక్కువగా మోపకుండా ఉండే విధంగా ధరను నిర్ణయించామన్నారు. జిల్లా అసోసియేషన్ తీర్మానం మేరకు ఫిబ్రవరి 15 నుండి ఒక్క అడుగుకి రూ.110 నుండి రూ.125 వరకు తీసుకోవాలని ధర నిర్ణయించామని తెలిపారు. రైతులను దృష్టిలో పెట్టుకొని నామమాత్రపు ధర లు నిర్ణయించామన్నారు. బోరు వేసే బిట్లు ధరలు పెరిగిన విష యాన్ని రైతు లు ప్రజలు అర్థం చేసుకొని పెంచిన ధరను దృష్టిలో పెట్టుకొని బోర్లు వేయి ంచుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కే.ఆదిరెడ్డి కే. వెంక టరా మిరెడ్డి టి.సోము సుధాకర్ రెడ్డి ఎం. రాముడు ఎస్.శివ రెడ్డి ఎస్.నారా య ణరెడ్డి ఎన్. నాగరాజు డి.రా జశేఖర్ చిదంబర్ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన నిర్వహిస్తున్న బోర్ వెల్ యాజమన్యాలు

# కార్మికుల సమస్యలపై 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం

## - వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

కార్మిక, కర్షక ప్రజా సమస్యలపై ఈ నెల 12న జరగనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దామని వైఎస్ఆర్ సిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి పిలుపునిచ్చారు. ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయడంలో భాగంగా మంగళవారం బైక్ ర్యాలీని నిర్వహించారు. వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను అమల్లోకి తీసుకొచ్చిందని అవి అమలు పరిస్తే 90శాతం ఉన్న సామాన్య ప్రజలు, కార్మికులు ప్రభుత్వ ఉద్యోగుల కొనుగోలు శక్తిని బలహీన పరుస్తుందన్నారు. దీని ప్రభావం అసంఘటిత కార్మికులు, చిరు వ్యాపారులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. అదే విధంగా కార్మికుల సమస్యలపై నిర్వహిం చనున్న దేశ వ్యాప్త సమ్మెకు వైసి పి ట్రేడ్ యూనియన్ మద్దతుగా నిలు స్తుందని పేర్కొన్నారు. కార్యక్ర మంలో స్వచ్ఛందంగా అన్ని వర్గా ల కార్మికులు, ప్రజలు ఉద్యోగులు, పాల్గొనాలని ఆయన సూ చించారు. కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్రపాడు హుస్సేన్‌పీ రా, ట్రేడ్ యూనియన్ నేతలు సంపంగి రామాంజినేయులు, మార్కెట్ ఖాజా, రాజారత్నం, అనిల్‌కుమార్‌గౌడ్, కాకర్ల శ్రీనివా సరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీలో పాల్గొన్న వైసిపి ట్రేడ్ యూనియన్ నేతలు

# ఎంఎస్‌ఎంఈ అభివృద్ధిపై పరిశోధన చేసిన సతీష్ నాయక్‌కు పీహెచ్‌డీ

అనంతపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త బ్యూరో

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ అనంతపురము నుంచి మేనేజ్మెంట్ విభాగంలో సతీష్ నాయక్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆయన అనంతపురంలోని పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్‌లో సహాయ అధ్యాపకునిగా సేవలందించారు. శ్రీ బాలాజీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా.మాదాల సుబ్బారావుని ప్రధాన పర్యవేక్షకుడిగా, ఆచార్య టి. నారాయణ రెడ్డి అంతర్గత పర్యవేక్షణలో అనంతపురం జిల్లాలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధిపై ప్రాథమిక సమాచార ఆధారంగా పరిశోధన చేసి పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఈ పరిశోధనలో ఎంఎస్ఎంఇ యూనిట్లు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి అవకాశాలు, ప్రభుత్వ ఆర్థిక సహాయం, సబ్సిడీలు, సాంకేతిక పరిజ్ఞానం, ఉపాధి కల్పన, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సింగిల్ డెస్క్ పోర్టల్, జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా అందుతున్న సహాయ కార్యక్రమాలు పరిశ్రమల వృద్ధికి, ఉపాధి అవకాశాల పెరుగుదలకు కీలకంగా నిలుస్తు న్నట్లు వెల్లడైంది. సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక సహాయం, ఉపాధి కల్పన పరస్పరం ముడిపడి ఉన్నాయని, ఆధునిక సాంకేతికత స్వీకరణ ద్వారా ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుందని అధ్యయనం సూచించింది. ఈ సందర్భంగా శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ డా.పల్లె కిషోర్, మాజీ మంత్రి డా. పల్లె రఘునాథ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, సతీష్ నాయక్‌కు అభినందనలు తెలిపారు.



సతీష్‌నాయక్

# అభివృద్ధి సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

## - టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ - పి.కొత్తపల్లిలో సి.సి.రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

పామిడి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం అని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పామిడి గ్రామపంచాయతీ పరిదిలోని పి.కొత్తపల్లి గ్రామంలో రూ.13 లక్షల వ్యయంతో చేపట్టనున్న సి.సి.రోడ్డు నిర్మాణానికి మంగళవారం టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్దే మా ధ్యేయం అని ప్రజల ఆకాంక్షలను అనుగుణంగానే అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అంటూ గుంతకల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి అగ్రగామిగా నిలుపుతామని ప్రత్యేకించి పామిడిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలియజేశారు. అంతకుముందు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్‌కు ఆపార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివా సరెడ్డి, టిడిపి క్లష్టర్ ఇన్‌చార్జ్ జింకల సంజీవ కుమా ర్, పట్టణ కన్వీనర్ బొమ్మా మోహన్, గుత్తి మార్కె ట్‌యార్డ్ వైస్ చైర్మెన్ కొట్టం మాలిక్, ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులు తది తరులు పాల్గొన్నారు.



సి.సి.రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న గుమ్మనూరు ఈశ్వర్.

# మానవ హక్కుల సంఘం కార్యదర్శిగా మాణిక్యం సుహేల్ నియామకం

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లా జాతీయ మానవ హక్కుల సంఘం యువజన విభాగం కార్యదర్శిగా మాణిక్యం సుహేల్ నియమితులయ్యారు. నగరంలోని జిల్లా పరిషత్ అతిథి గృహంలో మంగళవారం నిర్వహి ంచిన సమావేశంలో ఈ మేరకు ఆయనకు ఉత్తర్వులను అందజే శారు. రాష్ట్ర అధ్యక్షులు సాయితేజా కుండి శెట్టి, జిల్లా న్యాయ సలహాదారులు ఓబుళపతిలు సుహేల్‌కు ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా సుహేల్ మాట్లాడుతూ.. తనపై నమ్మ కం ఉంచి యువజన విభాగం కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. మానవ హక్కుల ఉల్లంఘనలకు తావు లేకు ండా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలలో చైతన్యం తీసుకొస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నేతలు కేశవ్, చంద్రమో హన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాన్ని అందిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు సాయితేజ